## బి.ఏ., స్పెషల్ తెలుగు – సెమిస్టర్ – 1 ప్రాచీనకవితా పరిచయం

సమయం: 3 గం. మాదిరి ప్రశ్నాపత్రం మొత్తం మార్కులు: 75

### అ – విభాగము

**1. క్రింది వానిలో ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 8 మా**

(అ) ఎవ్వతెవీవు భీత హరిణేక్షణ। యొంటి జరించె దోటలే
కివ్వనభూమి భూసురుడనేఁ బ్రవరాఖ్యుడ ద్రోవ తప్పితిన్
గ్రొవ్వన నిన్నగాగ్రమునకున్ జనుదెంచి పురంబుఁజేర నిం
కెవ్విధి గాంతుఁ? దెల్పగదవే! తెరువెద్ది? శుభంబు నీకగున్.

(ఆ) తను హృద్భాషల సఖ్యమున్, శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జనుడై యుండుట భద్రమంచుఁదలతున్ సత్యంబు దైత్యోత్తమా!

**2. క్రింది వానిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 3 మా**

(ఇ) తాలిమిఁబేర్చు వారలను.......భర్తకున్!

(ఈ) అంధేందూదయముల్.........సంసారముల్!

**3. క్రింది వానిలో నాలుగింటిని సందర్భ సహితంగా రాయండి. 4×3=12మా**

(ఉ) పాదయుగముతోడి పశువుగాక! (ఊ) నీ దారిద్ర్యమపనయింతుఁ, జింతనపనయింపు.

(ఋ) తల్లిగల్గిన నేల తపసిగానిచ్చు (ౠ) బుద్ధిజాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్

(ఎ) ఉన్నాడులెస్స రాఘవుడు (ఏ)తల్లిగల్గిన నేల తపసిగా నిచ్చు

### ఆ – విభాగము

**4. క్రింది వానిలో నాలుగింటికి సంగ్రహ సమాధానాలు రాయండి 4×3=12మా**

(ఏ) బెజ్జమహాదేవి శివునికి చేసిన ఉపచారాలను రాయండి.

(ఐ) నాడీజంఘోపాఖ్యానం అందించే నీతి ఏమిటి?

(ఒ) హిరణ్యకశివుడు విద్య యొక్క గొప్పదనాన్ని తన కుమారునికేమని వివరించాడు?

(ఓ) పాదలేపనం కరిగిపోయిన ప్రవరుడెలా బాధ పడ్డాడు?

(ఔ) సీత తన శిరోరత్నాన్ని హనుమంతునికిస్తూ ఏమని పలికింది?

(అం) బెజ్జమహాదేవి కథను సంగ్రహంగా రాయండి.

**5. క్రింది వానిలో మూడింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి 3×8=24మా**

(క) బెజ్జమహాదేవి కథను వివరించండి.

(ఖ) నాడీజంఘోపాఖ్యానాన్ని విశ్లేషణాత్మకంగా రాయండి.

(గ) ప్రహ్లాద చరిత్ర పై ఒక వ్యాసం రాయండి.

(ఘ) మీ పాఠ్యభాగమాధారంగా వరూధిని పాత్ర చిత్రణ చేయండి.

(ఙ) అశోకవనంలో జానకి స్థితిని వివరించండి.

(చ) ప్రహ్లాద చరిత్ర ఆధారంగా పోతన కవితారీతులను వివరించండి.

**ఇ – విభాగము**

**6. (ఛ) క్రింది వానిలో నాలుగింటిని విడదీసి సంధి పేర్లు వ్రాయండి. 4×1=4మా**

1. సమ్మదమంద 2. అంబుజోదర 3. సురలందోలుట

4. దుర్బ్రాహ్మణుడు 5. ముహుర్ముహు: 6. సిద్ధాపదేశము

**(జ) క్రింది వానిలో నాలుగింటికి విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేర్లు వ్రాయండి.**

**4×1=4మా**

1. నగమహత్త్వము 2. మహాబకము 3. మోహాంధుడు

4. భీతహరిణేక్షణ 5. ధనార్థి 6. సంసారజీమూతము

**7. (ట) క్రింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. 4 మా**

"అనుదిన సంతోషణములు, జనశ్రమతాపదు:ఖ సంశోషణముల్

తనయుల సంభాషణములు, జనకులకుం గర్ణయుగళ సద్భూషణముల్"

**(డ) క్రింది పద్య పాదాలలో ఒకదానికి గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్య పాదమో తెల్పండి. 1×4= 4 మా**

(i) వదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండవై

(ii) వార్తయందు జగము వర్తిల్లుచున్నది

యదియు లేని నాడ యఖిల జనులు